క్లుప్తంగా

రాష్ట్ర కో-ఆపరేటివ్ చైర్మన్‌ను కలిసిన నాయకులు



మోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న నాయకులు

కథలాపూర్: రాష్ట్ర కో–ఆపరేటివ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డిని కథలాపూర్ మండలం కాంగ్రెస్ నాయకులు సోమవారం హైదరాబాద్‌లో కలిశారు. నాయకులు మోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కల్లెడ గంగాధర్, గోపిడి ధనుంజయ్‌రెడ్డి, జవ్వాజి రవి పాల్గొన్నారు.

జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక



రాహుల్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

ఇబ్రహీంపట్నం: బీహార్‌లో నిర్వహించనున్న జాతీయ హ్యాండ్‌బాల్ 52వ సీనియర్ నేషనల్ పోటీలకు మండలంలోని వర్షకొండ గ్రామానికి చెందిన తాండ్ర రాహుల్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వర్షకొండ రాహుల్‌ను మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పానకంటి వెంకట్, గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో తుక్కరాం, గుజ్జెరి ప్రకాశ్, గంగాధర్, బొబ్బిలి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

సెప్టిక్ ట్యాంకు నిర్వాహకులకు జరిమానా



సెప్టిక్ ట్యాంకు వద్ద పరిశీలిస్తున్న మున్సిపల్ సిబ్బంది

కోరుట్ల: పట్టణంలోని ఓ సెప్టిక్ ట్యాంకు నిర్వాహకుడు సెప్టిక్ ట్యాంకు నుంచి తొలగించిన వ్యర్థాలను పట్టణ శివారులో బహిరంగంగా వేయడంతో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు రూ. 5వేల జరిమానా విధించినట్లు శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, ప్రవీణ్ తెలిపారు. సెప్టిక్ ట్యాంకు వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయొద్దని హెచ్చరించారు.

యువకుడి వైద్యానికి ఆర్థిక సాయం



ఆర్థికసాయం అందిస్తున్న సభ్యులు

పెగడపల్లి: కిడ్నీ సమస్యతో చికిత్స పొందుతున్న యువకుడికి పద్మశాలీ సేవా సంఘం ఆర్థికసాయం అందించి, ఉదారత చాటుకున్నారు. మండలంలోని బతికెపల్లి గ్రామానికి చెందిన తుమ్మ లక్ష్మణ్ కిడ్నీ సమస్యతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నాడు. ఆయ చికిత్స కోసం స్థానిక పద్మశాలి సేవా సంఘం సభ్యులు విరాళాలు సేకరించి, బాధితుడి తండ్రి తుమ్మ సత్తయ్యకు రూ.50వేలు అందజేశారు. కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు జుంజురు రాజమల్లు, కార్యవర్గ సభ్యులు పెంట మల్లేశం, పెంట నరేందర్, ఒల్లాల వేంకటేశం,సభ్యులు పాల్గొన్నారు.

భగవద్గీత ప్రచారం



ప్రచారం చేస్తున్న ప్రబోధ సేవాసమితి సభ్యులు

వెల్గటూర్: ఎండపల్లి మండలం పాతగూడూర్‌లో ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞానవేదిక లక్షెట్టిపేట, కొడిమ్యాల సమితి సభ్యుల ఆధ్వర్యంలో త్రైతసిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు. భగవద్గీత గొప్పదనాన్ని, ప్రాశస్త్యాన్ని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞానవేదిక అధ్యక్షుడు ఆర్ రాజు, నాగిరెడ్డి, రాకేశ్, నాగేశ్వర్ రావు, విక్రమ్, వేణుగోపాల్, నాగమణి, దీక్షిత్, రాజు, రవళి, ఉమాబాయ్, సంధ్యారాణి, అనుతేజ్, ప్రవీణ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కోర్టులో న్యాయవాదుల హోలీ వేడుకలు



రాయికల్‌లో హోలీ సంబరాల్లో ఉపాధ్యాయులు



జగిత్యాల రూరల్: పొరండ్లలో యువకుల సంబరాలు

హోలీ సంబరాలు

జగిత్యాలరూరల్/ జగిత్యాల జోన్/ కోరుట్ల/ రాయికల్/పెగడపల్లి/మల్యాల/వెల్గటూర్ /మల్లాపూర్/మెట్‌పల్లి/సారంగాపూర్: హోలీ వేడుకలు జిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. యువతీ, యువకులు రంగులు చల్లుకుంటూ హోలీ వేడుకలు నిర్వహించుకున్నారు. యువకులు, పిల్లలు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా, ఆనందంగా గడిపారు.వేడుకల్లో చిన్న, పెద్ద తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు. యువతీ, యువకులు ఉత్సాహంగా, ఉల్లాసంగా ఆటలు ఆడుతూ.. పాటలు పాడుతూ హోరెత్తించారు. యువకులు బైక్‌లపై సవారి చేస్తూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఒకరికి ఒకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, యువజన సంఘాల నాయకులు, మహిళలు, విద్యార్థులు, చిన్నారులు పాల్గొన్నారు.



మల్యాలలో హోలీ వేడుకలు



హోలీ వేడుకల్లో హౌజింగ్‌బోర్డు కాలనీ మహిళలు



కోరుట్ల వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో..



మల్లాపూర్‌లో రంగులు చల్లుకుంటున్న చిన్నారులు



వెల్గటూర్ అంబేడ్కర్ చౌరస్తాలో హోలీ వేడుకల్లో యువకులు



మెట్‌పల్లి: హోలీ సంబరాల్లో ఆర్డీవో శ్రీనివాస్‌తో ఉపాధ్యాయులు



సారంగాపూర్‌లో హోలీ వేడుకలు



పెగడపల్లిలో హోలీ ఆడుతున్న యువకులు

వైభవంగా లక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణం



ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తిలో స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఇబ్రహీంపట్నం: మండలంలోని వేములకుర్తిలో సోమవారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామి వారిని పల్లకిలో ఊరేగించి, అనంతరం కల్యాణం చేసి, భక్తులకు అన్నదానం చేశారు. కల్యాణంలో కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి నర్సింగరావు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీ రాజరాజేశ్వర, వేంకటేశ్వర స్వామి కల్యాణం

మల్లాపూర్: మండలంలోని చిట్టాపూర్‌లో సోమవారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వర, వెంకటేశ్వర స్వామి కల్యాణం, జాతర మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవాలలో కాంగ్రెస్ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు ముఖ్య అతిథిగా పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమానికి విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మైస లక్ష్మీ, ప్యాక్స్ చైర్మన్ నేరేళ్ల మోహన్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

నారసింహ స్వామి కల్యాణం..

ఇబ్రహీంపట్నం: మండలకేంద్రంలోని శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో సోమవారం లక్ష్మీ నర్సింహస్వామి కల్యాణాన్ని అర్చకులు దివాకర్ చారి, నవీన్‌చారి ఘనంగా నిర్వహించారు. ఈ కల్యాణానికి భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీసీతారాముల కల్యాణానికి ఏర్పాట్లు



పసుపు దంచుతున్న మాతలు

జగిత్యాలటౌన్: శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని సీతారాముల కల్యాణానికి కావలసిన పసుపు, తలంబ్రాలు తయారు చేసే పనిలో నిమగ్నమయ్యారు సత్యసాయి సేవాసమితి సభ్యులు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రశాంతి నిలయంలో సాయి సేవా మాతలు కొత్త పంట పసుపు కొమ్ములను దంచి పసుపు తయారు చేయడంతో పాటు నూతన ధాన్యం గింజల నుంచి గోళ్లతో తీసిన కల్యాణ తలంబ్రాలు తయారు చేశారు. కార్యక్రమంలో సత్యసాయి సేవాసమితి కన్వీనర్ బట్టు రాజేందర్ దంపతులు, పూర్వ కన్వీనర్ చిటుమల్ల లక్ష్మీనారాయణ దంపతులు, సత్యాసాయి సేవాసమితి ప్రతినిధులు, మాతలు పాల్గొన్నారు.

కనుల పండువగా వెంకన్న రథోత్సవం



తక్కళ్లపెల్లిలో వెంకన్నస్వామి రథోత్సవంలో భక్తులు

కథలాపూర్: మండలంలోని తక్కళ్లపెల్లిలో శ్రీ వేంకటేశ్వరస్వామి రథోత్సవం సోమవారం ఉదయం కన్నుల పండువగా జరిగింది. రథోత్సవం గ్రామంలోని ప్రధానవీధుల గుండా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ఆలయ కమిటీ చైర్మన్ జిల్లా సత్యం, ఎంపీటీసీ జిల్లా లక్ష్మి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీలక్ష్మి నృసింహస్వామి జాతర

మండలంలోని గంభీర్‌పూర్‌లో శ్రీలక్ష్మినృసింహస్వామి జాతర సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా స్వామివారి కల్యాణం జరిపించారు.భక్తులకు అన్నదానం చేశారు. ఉత్సవాల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎంపీపీ జవ్వాజి రేవతి, మాజీ సర్పంచ్ పోతు సింధూజ, అర్చకులు మాధవచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

అష్టలక్ష్మీ ఆలయంలో రథోత్సవం

కోరుట్ల: పట్టణంలోని అష్టలక్ష్మీ ఆలయంలో సోమవారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదానాలు

పెగడపల్లి:మండలంలోని పలు ఆలయాల్లో పౌర్ణమి పురస్కరించి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని రామచంద్రునిపల్లి సాయిబాబా, పెగడపల్లి, బతికపల్లి భక్త మార్కండేయ స్వామి ఆలయాల్లో అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

లక్ష్మీ నృసింహస్వామిని దర్శించుకున్న జెడ్పీచైర్‌పర్సన్



లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకున్న జెడ్పీచైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాలరూరల్: మండలంలోని చల్‌గల్‌లో జరుగుతున్న శ్రీ లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలకు సోమవారం జెడ్పీచైర్‌పర్సన్ దావ వసంత దంపతులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు వారిని సన్మానించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్‌రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆకుల గంగారెడ్డి, ఉపాధ్యక్షుడు పెండెం శ్రీను, కార్యదర్శి సాంబారి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

పోచమ్మ ఆలయంలో దీక్షలు

మల్యాల: మండల కేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్న ముత్యాల పోచమ్మ ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు దీక్షలు చేపట్టారు. ఏప్రిల్ 4న ముత్యాల పోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు నిర్వహించనున్నామని ఆలయ కమిటీ చైర్మన్ ఎల్లాల జనార్దన్‌రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు దీక్షలు తీసుకున్నారు.

ఆంజనేయస్వామి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

కథలాపూర్: మండలంలోని చింతకుంట గ్రామ శివారులో రామాలయం గుట్టపై శ్రీ ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటుకు సోమవారం నాయకులు, గ్రామస్తులు భూమిపూజ చేశారు. అర్చకులు మాధవచారీ, వినోద్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. విగ్రహం ఏర్పాటుకు స్థానికుడు శ్రీగద్దె నరహరి ముందుకు వచ్చారు. కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు, హనుమాన్ దీక్షాపరులు పాల్గొన్నారు.

ధర్మ స్టూడెంట్స్ సంఘం కార్యవర్గం నియామకం

మల్యాల: మండల కేంద్రంలో ధర్మ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కోకన్వీనర్ సదానందం ఆధ్వర్యంలో సోమవారం కమిటీని నియమించారు. కన్వీనర్‌గా ప్రభాస్, కోకన్వీనర్‌గా ప్రణీత్‌ను నియమించినట్లు సదానందం తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలని సూచించారు.

వైద్యుడి విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై కేసు

రాయికల్: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఉదయ్‌కుమార్‌ను సోమవారం రాయికల్‌కు చెందిన సూర్య, కిరణ్, అభి, సంజయ్ మరికొంత మంది యువకులు డాక్టర్ విధులకు ఆటంకం కలిగించి బూతులు తిట్టి బెదిరించారు. దీంతో డాక్టర్ ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అజయ్ తెలిపారు.

క్రికెట్ టోర్నీ విజేత 'యూనివర్సల్ రైడర్స్'

కోరుట్ల రూరల్: మండలంలోని యూసుఫ్‌నగర్, మెట్‌పల్లి మండలం చింతలపేట్‌లోని పులి గుట్టల గ్రౌండ్‌లో నిర్వహించిన వీపీఎల్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్‌లో జగ్గాసాగర్ గ్రామానికి చెందిన యూనివర్సల్ రైడర్స్ టీం విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో యూనివర్సల్ రైడర్స్ జగ్గాసాగర్, కేఎస్ రెడ్డి గార్డెన్స్ వెల్లుల్ల టీంలు తలపడగా యూనివర్సల్ టీం విజేతగా నిలిచింది. విన్నర్ టీంకు రూ. 40 వేలు, రన్నర్ టీంకు రూ. 20 వేలు ప్రైజ్ మని అందించారు. ఎంపీ ధర్మపురి అర్వింద్ సౌజన్యంతో ప్రైజ్ మనీ, మెమొంటోలు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో శిరీష్, బూమానందం, ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

నేడు రైతువేదికలో వీడియోకాన్ఫరెన్స్

సారంగాపూర్: మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం ఉదయం రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వడానికి రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్తలతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ విస్తీర్ణాధికారి వెంకటేశ్ తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

మల్లాపూర్ : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. మండలంలోని చిట్టాపూర్‌లో సోమవారం మాట్లాడారు. కాంగ్రెస్ నేతృత్వంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం 100 రోజుల్లోనే హామీలన్నీ అమలు చేసిందన్నారు. కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలని సూచించారు. అనారోగ్యంతో బాధపడుతున్న రొడ్డ సంతయ్యను పరామర్శించారు. అనంతరంకార్యక్రమంలో సీడీసీ మాజీ చైర్మన్ కంది బుచ్చిరెడ్డి, కడకుంట్ల సాయికుమార్, యూత్‌కాంగ్రెస్ మండల ప్రధానకార్యదర్శి ప్రణయ్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

గ్రామదేవతల ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం



పూజలు, హోమం నిర్వహిస్తున్న అర్చకులు

సారంగాపూర్: మండల కేంద్రంలో సోమవారం గ్రామ దేవతల ప్రతిష్ఠాపనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీమహాలక్ష్మీ, సారగమ్మ, బంగారు పోచమ్మ, ముత్యాల పోచమ్మ అమ్మవార్ల ప్రతిష్ఠాపన సందర్భంగా మంగళవాయిద్యాలతో శోభాయాత్ర నిర్వహించి, అమ్మవార్లను హోమశాలకు తీసుకువచ్చి ప్రత్యేక పూజలు ప్రారంభించారు. అనంతరం మూర్తులకు జలాధివాసం పూర్తి చేశారు. మరో మూడు రోజులు ప్రతిష్ఠాపన ఉత్సవాలు కొనసాగనున్నాయి.